# దొంగకి నమస్కారం

-కాకాని కము

సాయంత్రం అరవుతూంది.

పల్చగా కనుచీకట్లు ముసురుకొంటున్నాయి.

ఊరిచివర కొండకోన ప్రాంతం. చెట్లు ఎత్తుగా దట్టంగా ఉండటం చేతనేమో ఆ చీకటి మరింత దట్టంగా ఉంది.

పెద్ద పెద్ద కొండరాళ్ళ నట్టనడుమ నుంచి పాయలు పాయలుగా సెలయేరు గలగలా ప్రవహిస్తూంది.

దూరంగా ఎక్కడో ఆకాశంలో ఒక తీతువుపిట్ట గిరికీలు కొడుతూ అరుస్తోంది.

ఎత్తయిన ఆ కొండరాళ్ళ నడుమ కూర్చుని గంజాయి దమ్ము పీలుస్తూ సారా తాగుతున్నాడు గజదొంగ గంగన్న. అప్పటికే రెండు సారా ప్యాకెట్లు ఖాళీ చేశాడు. ఇంకో రెండు వాడి పక్కనే వున్నాయి. వాటిని కూడా ఖాళీ చెయ్యటానికి ఆయత్త పడుతున్నాడు.

సారామత్తుతో గంజాయి దమ్ముతో వాడి శరీరం, మెదడు మొద్దుబారుతున్నాయి. వాడి కళ్ళు ఎర్రగా జ్యోతుల్లా మెరుస్తున్నాయి. ఒక రకంగా అది వాడి రహస్య స్థావరం.

రోజులో మూడొంతులు అక్కడే గడుపుతాడు. దొంగిలించిన డబ్బూ దస్కం అన్నీ....ఆ కొండరాళ్ళ మధ్య గుహాంతర్భాగాలలో రహస్యంగా నిక్షిప్తం చేస్తాడు.

ఊరిచివర కొండకోన ప్రాంతం చిట్టడివిని తలపించే అటవీప్రాంతం కావటంతో అటుదిక్కుగా నరసంచారం అంతగా ఉండదు. ఆ కొండకోనలు సర్పజాతులకి నిలయం అని మైనాలు, అడవి నక్కలు, చిరుతలు అక్కడ తిరుగుతాయని చాలామంది అభిప్రాయం. కట్టెలు కొట్టుకునే శ్రామికులు ఆ జంతుజాలాన్ని చాలా సార్లు ఆ ప్రాంతాల్లో చూసి వుండటం చేత ప్రాణ భయంతో అటు దిక్కు కట్టెలు కొట్టుకుందుకు కూడా రావటం మానివేశారు.

కానీ గంగన్నకి అటువంటి భయాలు లేవు. వంటి నిండా రోమాలతో నల్లగా ఒళ్ళు, ఎర్రకళ్ళతో వుండే వాడ్ని చూస్తే జంతువులకీ ఝుడుపు వస్తుంది. దూరంగా జంతువు కనిపించిందంటే చాలు కూసైన రాళ్ళని విసిరి వాటిని ఆ ప్రాంతాలకి రాకుండా తరిమికొట్టడంలో దిట్ట గంగన్న.

"అవి నన్నేటి సేస్తాయ్?" అనుకుంటాడు గర్వంగా మీసం మెలేస్తూ.

సన్నగా ఏదో లొల్లాయి పదం పాడుతూ గట్టిగా దమ్ము పీల్చి సారా ప్యాకెట్టు ఎత్తి నోట్లో పోసుకోబోతున్న గంగన్న ఎదురుగా ఏటి ఒడ్డున కనిపిస్తున్న దృశ్యం చూస్తూనే తృళ్ళి పడ్డాడు.

"అర్రె..." అనుకుంటూ మసకబారుతున్న కళ్ళని చికిలించి మెడ సారించి మరీ చూశాడు.

"అర్రెర్రె..ఏంది అది..ఏదన్నా జంతువా? లేక మడిసా?" అనుకుంటూ ఆత్రంగా కొండరాయి చాటు నుంచి ముందుకి వంగి నిక్కి నిక్కి చూశాడు. కళ్ళు విప్పార్చుకుని మరీ చూశాడు.

ఎవురో ముసలాడు.

అంతవరకు శిలలా ఏటిఒడ్డున కూర్చున్న వాడు చివాలున లేచి నిల్చున్నాడు. నెమ్మదిగా కదులుతున్నాడు.

"అరె..ఎవుడాడు? ఎంతసేపట్నుంచి ఆడ కూసున్నాడు. నే గమనించనే లేదు...అసలిటు దిక్కు ఎవరూ రారు. ఈడెందుకు వచ్చినట్టు? పోలీసోళ్ళ తరపునుంచి కాదుకదా? మారు ఏషంలో నన్నుగాని ఉసిపట్ట టానికి రాలేదు గదా?" గంగన్నలో ఆందోళన మొదలైంది.

ఎత్తుమీద ఆ కొండరాళ్ళ పక్కన నక్కి అలాగే కిందికి ఏటి ఒడ్డుకి చూస్తూ వుండిపొయ్యాడు.

ఎన్నడూ లేని ఓ అనూహ్యామైన జలదరింపు గంగన్నలో..తలవని తలంపుగా ఆ ప్రాంతంలో అదీ ఆ కనుచీకటి వేళ ఒక వృద్ధుడు.

"ఈ ముసలాడికి ఈ సమయంలో ఇక్కడేం పనబ్బా?" గంగన్నలో సన్నని భయాందోళనలతో పాటు ఉత్సుకత కూడా బయలుదేరింది.

కళ్ళకి ఎక్కిన మత్తు దిగినట్లు అయ్యింది. ఏం జరగబోతూంది? తన ఉనికి పోలీసోళ్ళకి గాని తెల్వలేదు కదా? ఈ ముసలాడు పోలీసోళ్ళ సుట్టం కాదుకదా?

"అహ! తెలిసి వుండదు. ఈ ముసలాడు దొంగని ఎదకటానికి వచ్చిన వాడిలా అగుపించటం లేదు. మరైతే ఎందుకొచ్చినట్టు? అడివి ఆకులకోసమో కట్టెల కోసమో వచ్చాడా? పగలంతా ఆ పని చేసుకుని విశ్రాంతిగా కూసున్నాడా?"

గంగన్న రకరకాలుగా ఆలోచిస్తూ అలాగే చాటుగా రాళ్ళ వెనక నక్కి కిందికి ఆ ముసలాడి కేసి చూస్తూ వుండిపోయాడు.

ఆ ముసలాడు భారంగా లేచాడు.

మాసికలు వేసిన ముతక పంచె, నీరుకావి చొక్కా, భుజం మీద తుండు, నెరిసిన జుత్తు, పెరిగిన గెడ్డం, యాభై ఏళ్ళకంటె ఎక్కువ వుండదు వయసు.

కానీ తొంభైఏళ్ళ వాడిలా భారంగా లేచాడు.

ఏట్లోకి దిగి దోసిల ఎత్తి నీళ్ళు తాగాడు. రెండు చేతులు ఎత్తి ఆకాశానికి..పడమటి దిశగా పూర్తిగా కృంగిపోయిన సూర్యకాంతికి నమస్కారం చేశాడు.

నెమ్మదిగా ఒడ్డునుంచి రాళ్ళమీద ఎగబ్రాకుతూ పైకి వచ్చాడు. పెద్ద చెట్టు కిందికి వచ్చి చెట్టు చాటుగా దాచిన కొత్త చాంతాడు చుట్ట బయటికి తీశాడు.

"ఆర్నీ..తాడు తెచ్చాడు. అంటె కట్టెలు మోపు కట్టి తీస్కుపోతాడా?" కొండచరియల చాటునుంచి గంగన్న కిందికి అలాగే చూస్తూకూర్చున్నాడు.

అప్పటికే గంగన్న కళ్ళకి ఎక్కిన మైకం పూర్తిగా దిగిపోయింది.

> ఒకదానిపై ఒకటి ఎత్తుగా పేర్చిన ఆ రాళ్ళ మీదకి జాగ్రత్తగా ఎక్కి ఉరి తాడుని మెడకి బిగించుకుని బలంగా "ఫట్" మని కాళ్ళకింద నున్న నాపరాళ్ళని 'ఫెడేల్' మని తన్నేశాడు. పెళ పెళ పెళమంటూ పేర్చిన ఆ నాపరాళ్ళు పేకమేడల్లా కిందికి దొర్లిపొయ్యాయి. క్షణంలో ముసలాడు ఉరితాడు మెడకి బిగిసి చెట్టు కొమ్మకి వ్రేలాడ సాగాడు.

మరొక ప్రక్క వెలుగు పూర్తిగా అంతరించి చీకట్లు ముసురుకుంటున్నాయి.

గంగన్న మరింత ముందుకి వచ్చి కొండరాయి చాటునుంచి కిందికి ఆ ముసలాడికేసి అలాగే చూస్తూ కూర్చున్నాడు.

ఆ ముసలాయన గుండ్రంగా చుట్టలు చుట్టి వున్న కొత్తచాంతాడుని విప్పాడు.

ఒకసారి చుట్టూ కలయచూసి నాపరాళ్ళల్లో వున్న చిన్న చిన్న రాళ్ళని ఏరి తెచ్చి ఒకదానిపై ఒకటిగా పేర్చాడు.

"అరె. ఈ ముసలాడు ఏం చెయ్యబోతున్నాడు?" ఎత్తుమీద కొండ చరియ చాటుగా వున్న గంగన్నకి ఇంకా అర్థం కావటం లేదు. అలాగే కళ్ళు విప్పార్చి చూస్తున్నాడు.

అంతలో ఆ ముసలాడు చాంతాడు తీసి ఒక కొసని బలంగా వున్న చెట్టుకొమ్మ మీదికి విసిరాడు. గుండ్రంగా జారుముడి వేశాడు ఉరితాడులా.

ఆ తరువాత మళ్ళీ ఒకసారి రెండు చేతులు ఎత్తి ఆకాశానికి నమస్కరించాడు.

ఒకదానిపై ఒకటి ఎత్తుగా పేర్చిన ఆ రాళ్ళ మీదకి జాగ్రత్తగా ఎక్కి ఉరి తాడుని మెడకి బిగించుకుని బలంగా

''ఫట్'' మని కాళ్ళకిందనున్న నాపరాళ్ళని 'ఫెడేల్'మని తన్నేశాడు.

పళ పళ పళమంటూ పేర్చిన ఆ నాపరాళ్ళు పేకమేడల్లా కిందికి దొర్లిపొయ్యాయి.

క్షణంలో ముసలాడు ఉరితాడు మెడకి బిగిసి చెట్టుకొమ్మకి వ్రేలాడ సాగాడు.

అంతవరకూ వినోదం చూసినట్టు చూస్తున్న గంగన్నలో ఒక్కసారి కుదుపు వచ్చినట్లయి వెర్రి కేక పెట్టాడు.

అప్పటిదాకా గంగన్నలో వున్న సందేహాలన్నీ పటాపంచలయ్యాయి. భయాలు మటుమాయం అయ్యాయి.

''ఓయ్ ముసలాయన...ఎవురయ్యా సామీ నువ్వు..ఎందయ్యా సేస్తున్న పని...ఓయ్...'' అని వెర్రి వెర్రి కేకలు పెడుతూ గుట్టల్ని మిట్టల్ని దాటుతున్న లేడికూనలా ఛెంగు చెంగుమని కొండచరియలు మీంచి దూకుతూ చెట్లని పుట్టల్ని దాటుకుంటూ కిందికి ఏటి ఒడ్డున చెట్టదగ్గరకి వచ్చి గాల్లో వ్రేలాడుతున్న ఆ ముసలాడి కాళ్ళని గట్టిగా పట్టుకుని పైకి ఎత్తాడు.

అప్పటికే ఆ ముసలాడి మెడకి కొత్త కొబ్బరితాడు బిగుసుకుని కోసుకుపోతోంది.

వే వే వే...అని వెర్రివాడిలా మూలుగుతూ కళ్ళు తేలేసి ముసలాడు నాలిక బయటికి చాపి నోరంతా తెరిచి గాలి పీల్చుకొంటున్నాడు.


కళ్ళు ఎర్రగా జ్యోతుల్లా నెత్తురు చిమ్ముతున్నాయ్.

''ఓరి బాబూ..ఓరి నాయనో...'' అని గంగన్న లబలబ లాడుతూ అతికష్టంగా బరువు ఓపుతూ ఆ ముసలాడి రెండు కాళ్ళని ఎత్తి పట్టుకుని గభాల్న ఎగిరి మరొక చేత్తో చెట్టుకొమ్మని పట్టుకొన్నాడు.

గభాల్న చెట్టు మీదికి దూకి తాడు ముడిని చేజార్చి తాడుతోపాటుగా తను కిందికి దూకాడు.

ధబ్బున కింద పడబోతున్న ఆ ముసలాడి శరీరాన్ని అమాంతం రెండు చేతులా గుండెకి హత్తుకుని జాగ్రత్తగా ఎత్తి కింద ఒత్తుగా వున్న పచ్చగడ్డిలో పడుకోపెట్టాడు.

దొంగతనాల్లో ఆరితేరిన వాడు గోడల మీదికి ఎగబ్రాకటం ఎత్తులమీంచి దూకటం బాగా అలవాటైన వాడు కావటంతో అతి నేర్పుగా చెట్టుకి వేలాడుతున్న ఆ ముసలాడ్ని కిందికి చేర్చాడు.



అప్పటికే కొనవూపిరితో కొట్టుకుంటున్నాడు ఆ ముసలాడు.

గబగబా ఆ ముసలాయన మెడకి వున్న వుచ్చు తీసేసి దుస్తులు లూజు చేశాడు.

మళ్ళీ ఛెంగున లేడిలా వాగు దగ్గరికి దూకి పెద్ద తామరాకు దొన్నెలో నీళ్ళు తెచ్చి ఆ ముసలాడి ముఖం మీద జల్లి నోట్లో పోశాడు.

చల్లగాలి, నీళ్ళు సోకటంతో కొద్ది క్షణాలకి ముసలాడు కళ్ళు తెరిచాడు.

నెమ్మదిగా అతికష్టంగా గాలి పీల్చుకోసాగాడు.

కొసనున్న వూపిరి మళ్ళీ బొందిలోకి వచ్చింది.

గంగన్న ఆయన అరికాళ్ళల్లో చేతుల్లో రాపిడి చేసి వేడి పుట్టించాడు.

మెడు చుట్టూ ఒరుసుకుపోయిన చర్మం మీద నీళ్ళు చిలకరించి బంకమట్టి తెచ్చి పల్చగా రాశాడు.

దాదాపు అర గంట తర్వాత ఆ ముసలాయన తేరుకుని, నెమ్మదిగా లేచి కూర్చున్నాడు.

గంగన్న అదిరిపడుతున్నటు గగ్గోలుగా అన్నాడు-

''ఏందయ్యా సామి! ఏంది నువ్వు చేసిన పని. తీరుబడిగా ఊరి సివర కొచ్చింది ఇందుకా? బలవంతాన పానం తీసుకోబొయ్యావు కదయ్యా నాసామి!''

''......''

''సమయానికి నేసూడబట్టి సరిపోయింది. లేకుంటే ఈసరికి ఏమయి వుండేటోడివి? ఆ...?''

ఆ వ్యక్తి విషాదంగా చిన్నగా నవ్వాడు.

''మీరెవరు?''

''నేనా. నాపేరు గజదొం....గం.... ఆ ఏదోలే. వల్లకాల్లో వీరయ్య. ముందు నీ సంగతి సెప్పు..నిండా పానం ఎందుకయ్యా తీసుకోవాలనుకున్నావ్?''

''ఎందుకేవుంది? బాధలు. నేవుండి నా కుటుంబానికి ఏమీ ప్రయోజనం లేదు. కనీసం నే చచ్చిపోతేనన్నా నల్గురూ మగదిక్కు లేని సంసారం అంత ఆడవాళ్ళు అని జాలపడతారని ఈ నిర్ణయం తీసుకున్నా. నల్గురు ఆడపిల్లలు. సరయిన సంపాదన లేదు. అప్పులు. అగచాట్లు. పెద్దపిల్లకి పెళ్ళి చేశాను. కానీ కట్నం చాలలేదని అల్లుడు ఒదిలేశాడు. పనిచేస్తున్న కంపెనీలో నాసాటి ఉద్యోగస్తులు ఏదో కుతంత్రం చేశారు. నామీద దొంగతనం అంటకట్టారు. ఉద్యోగం పోయింది. కంపెనీ డబ్బు లక్ష రూపాయలు తిన్నానని నా ఉద్యోగం పీకి నాకు సర్వీసులో రావలసిందంతా మినహాయించుకున్నారు. దొంగనని ఎవరూ పని ఇవ్వటం లేదు. ఈ బాధలతో నా పెళ్ళాం మంచం పట్టింది. ఆడపిల్లల పెళ్ళి చెయ్యాలి. డబ్బు లేదు. ఈ పరిస్థితిలో చావు తప్ప నాకు వేరే గత్యం........''

గంగన్న వికవికా నవ్వాడు.


''సాలు సాల్లే సామి. అందుకోసమని పానం తీసుకొంటావా? ఆడ కూతుళ్ళని బజారుపాలు సేస్తావా? నేను ఎవర్నీ అని అడిగావు కదా. సెప్తున్నా ఇను. నేను దొంగని. డబ్బుకోసం ఎందర్నో మోసం చేశాను. సంపటానికి కూడా

# 'ప్రేమ'ను అపార్థం చేసుకుంటేఎలా?

**-నాగార్జున**

బాలీవుడ్ ఫిలిం జర్నలిస్టులు అతన్ని 'సూపర్ స్టార్' అన్నా, దక్షిణాది వారు 'నంబర్ వన్ స్టార్' అన్నా, ఔనా? అన్నట్టు నవ్వుతూ వినయాన్ని ప్రదర్శించే యువ హీరో నాగార్జున.

పన్నెండు సంవత్సరాల నటజీవితంలో నాగార్జున నలభై ఐదు చిత్రాల్లో నటించాడు. ఎన్నో అవార్డులు అందుకున్నాడు. సినిమా ప్రేమికులను ఉత్సాహ పరిచే ఎన్నో విజయాలు, అభిమానులను సైతం సమాధాన పరిచిన కొన్ని అపజయాలు వెరసి అతను సాధించుకున్న అరుదైన వ్యక్తిత్వం.



ఇదొక కోణమైతే, ప్రతి సినిమా హీరో జీవితంలోనూ మరో కొంటెకోణం దాగుంటుందని ప్రేక్షకులు అభిప్రాయపడుతుంటారు. మనసు మంచిది, వయసు చెడ్డదనీ, ముఖ్యంగా సినిమా నటుల ప్రేమకలాపాలకు అడ్డు వుండదని జనం అనుకుంటూ ఉంటారు. గతంలో ఎందరో ప్రముఖ హీరోల గురించి ఇలానే అనుకున్నారు. ఇప్పుడు నాగార్జున గురించి కూడా సహజంగానే అనుకొంటున్నారు.

> **టాబు 'ఐ లవ్ నాగార్జున' అని చెప్పి ఉండవచ్చు. అయితే ఆమె ' ఐ లవ్ సాజిద్' అని చెప్పడం లాంటిది మాత్రం కాదు.**

ఇటీవల అందాలనటి 'టాబూ' ఒక ఆంగ్ల సినిమా మాసపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'ఐ లవ్ నాగ్' అని చెప్పింది. ఇంకేముంది. ఆ ప్రేమ పరిమళం అటు హిందీ, ఇటు తెలుగు చిత్ర పరిశ్రమల్లో గుప్పుమంది. ఇదే విషయాన్ని ఒక ప్రసిద్ధ సినీ జర్నలిస్ట్ నాగార్జునతో ప్రస్తావించాడు. అందుకు నాగార్జున చెప్పిన సమాధానాలు చాలా సమంజసంగానూ, మృదువుగానూ ఉన్నాయి.

ఇంతకూ అతనేమన్నాడో చూద్దాం-

''ప్రేమ అనే మాటను పవిత్రంగానూ, అపవిత్రంగానూ తీసుకోవచ్చు. మీరు నన్ను మీ ఫ్రెండ్‌ను ప్రేమిస్తున్నారా? అని అడిగితే, అవును ప్రేమిస్తున్నాను అని చెబుతాను. ఆ ఫ్రెండ్ ఆడకావచ్చు. లేదా మగ కావచ్చు. టాబు 'ఐ లవ్ నాగార్జున' అని చెప్పి ఉండవచ్చు. అయితే ఆమె ' ఐ లవ్ సాజిద్' అని చెప్పడం లాంటిది మాత్రం కాదు. ఇక్కడ ప్రేమకు అర్థం ఆయా వ్యక్తుల సంబంధాలను బట్టి వేర్వేరుగా ధ్వనిస్తుంది. మీ తల్లిని మీరు ప్రేమిస్తున్నారా? అని అడిగితే, అవును ప్రేమిస్తున్నాను అనేదే నా సమాధానం. ఇక్కడ అర్థం ఏమిటో మీకు తెలుసు' అన్నాడు.

మరి టాబూను ప్రేమించిన సాజిద్ ఏమనుకుంటూ ఉండొచ్చు? అన్న మరో ప్రశ్నకు- 'అతనేదో అనుకుంటాడని నేను భావించడం లేదు. సాజిద్ నాకు బాగా తెలుసు. అతను చాలా మంచివాడు. టాబూయే నన్ను అతనికి పరిచయం చేసింది. వాళ్లిద్దరు ప్రేమించుకుంటున్నారన్న విషయం నాకు తెలుసు. నేను నా హీరోయిన్లందరితోనూ చాలా చనువుగా ఉండేమాట నిజమే. మనీషా, పూజా, సోనాలీ... అందరితోనూ! నా ఉద్దేశం స్పష్టంగా చెబుతాను..మనం మన తల్లిని గౌరవించినట్టే ప్రతి స్త్రీనీ గౌరవించాలి'' అన్నాడు.

మరి మీకు మీ హీరోయిన్ల పట్ల గల బహిరంగ ప్రేమను గురించి మీ శ్రీమతి అమల ఏమనుకుంటారన్న ప్రశ్నకు సమాధానంగా నాగార్జున తృప్తిగా నవ్వుకున్నాడు. ''వాళ్లందరూ మా ఇంటికొస్తారు. అమలకు మంచి స్నేహితురాళ్లే. ఇక ఆమె ఈ వదంతులను ఎందుకు నమ్ముతుంది? ఇలాంటి విషయాల గురించి ఎవరు ఆలోచించినా సమయాన్ని వృధా చేస్తున్నట్టేనని నేను భావిస్తాను. అమల నా జీవిత సర్వస్వం. ఇంతకన్నా ఏం చెప్పను?-

'ప్రేమ' అనే పదం సృష్టించే రూమర్ల గురించి నాగార్జున అభిప్రాయాలు ఇలా ఉన్నాయి. ఇక అపార్థాలను వీడవలసింది మనమే! జనమే!!

-యం. కె.

---

సిద్ధం అయ్యాను. కాని తవరు డబ్బు కోసమే సచ్చిపోతానంటున్నారు. డబ్బు కోసం సావటవేంటి సామి? డబ్బు ఎట్లయిన సంపాయించుకోవచ్చు. కాని పానం పోతే సంపాయించ గలమా?'' అన్నాడు.

విరాగిలా చూశాడు ఆ వ్యక్తి.

''నిజమే. కాని నాకు ఆ డబ్బు సంపాయించటమే చాతకాలేదు. అందుకే ప్రాణం తీసుకుందామనుకున్నాను. కాని నువ్వు....''

మళ్ళీ పకపక నవ్వాడు గంగన్న.

''సాల్లే సామి. వూరుకో. తెలివి తెగింపు వుండాలేగాని డబ్బు సిటికెల్లో సంపాయించవచ్చు. తప్పుడు సాచ్చాలు వాదాలు సేసి నల్లకోటు పీడర్లు, దొంగ ఏపారాలు సేసి సావుకార్లూ, అబద్ధపు ఆపరేషన్లుసేసి డాకటర్లూ, దొంగ పట్టాలిచ్చి పంతుళ్ళు ఎంతెంత సంపాయించటం లే. రాజకీయాలు సేసి మంతురులు మాత్తరం తప్పుడు పన్లు సేసి సంపాయించటం లేదూ? అట్లన్నే నేను దొంగతనం సేసి సాలానే ఎనకేసినా. ఎవరికి సేతనయిన ఇద్దె ఆళ్ళు చూపించి సంపాయించుకొంటున్నారు. నేను అంతే. కిట్టమూర్తి దొంగతనం చేసి వెన్న సంపాయించుకోలే. ఆయనకి వెన్న ఇట్టం. నాకు సొమ్ము ఇట్టం. తిరపతెంకన్న వడ్డీ గుంజుకోవటం లే. ఇదీ అంతే. వుండుసామి.....''

అంటూ ఛెంగున లేడిలా కొండ చరియల్లోకి పరిగెత్తి అంత వేగంగానూ చేతిలో మూటతో తిరిగి వచ్చాడు గంగన్న.

చాటంత ముఖంతో నవ్వుతూ ఆపేక్షగా ఆ ముసలాయనికి చేతిలోని కాసుల మూటని అందించాడు.

''ఇగ్గోసామి. దీంట్లో బోల్డంత డబ్బు బంగారం ఉంది. తీసుకో. నీ అప్పులు అవసరాలు తీర్చుకో. ఆడకూతుళ్ళ పెండ్లి పేరంటం సెయ్యి. అంతేగానీ ఈ పాపిట్టి సొమ్ము కోసం నిండు పానం తీసుకోకుసామి. నీకు ఇంకా కావలిత్తే డబ్బు బంగారం ఇస్త. నాతాన శానా ఉంది. నాకు ఎవరూ లేరు. తీసుకోసామి...''

''.....!?''

''ఏంది సామి అట్ట సూత్తవ్. దొంగసొమ్ము పాపపు మూట అని అనుమానిత్తున్నావా? ఇది నా కట్టార్జితం సామి. ఇది నా వృత్తి. నా వృత్తి నేను చేసుకుంటున్న. అంతే. నీకంత పాప భయ్యం అనిపిస్తే అప్పుగా తీసుకో సామి. ఈ డబ్బుతో ఏపారం సేసుకో. నెమ్మదిగా నా బాకి వడ్డీతో తీర్చుకో. నువ్వు సినీమాల్లో సూడలే..ఎన్వీ రంగారావు, ఎన్టీఓడు, గజదొంగలుగా బందిపోటులుగా సంపాయించి పేదోళ్ళకి పంచుతారు. ఇదీ అంతే సామి. ముందు అవుసరానికి తప్పుడు పన్లు సేసినా తరువాత మంచి పన్లు సేస్తే పున్యమే వచ్చుద్ది సామి. తీసుకో..అదేంది..రామాయణం..రాసినోడు కూడా ముందు బందిపోటు దొంగేనంటగా? తరువాత మంచిగా అయి రామచరిత్ర రాసినాడుగా. ఇదీ అంతేసామి. ఈ సొమ్ముతో నీ అవసరాలు గడుపుకో. ఆ ఎనక మంచి పన్లు సెయ్యి. నేను దొంగతనం సెయ్యటం తప్పే అనుకో. కాని నీకిచ్చి నే మంచివాడ్ని అయితా. అట్లే నువ్వు మంచివాడివి కా సామి..తీసుకో సామి..తీసుకో...'' గంగన్న చేతిలో మూటని అందిస్తుంటే ఆ ముసలాయన మనసు మూగబోయింది.

''ఏది పాపం? ఏది పుణ్యం?''

కళ్ళనిండా నీరునిండి ఆ మసక చీకట్ల మధ్య గంగన్న రూపం మరింత మసక బారుతుంటే ఆర్ద్రంగా రెండు చేతులు జోడించాడు.

★